క్లుప్తంగా

నూతక్కి జెడ్పీహెచ్ఎస్‌కు ఎక్స్‌లెన్స్ అవార్డు



నూతక్కి(మంగళగిరి): జాతీయ క్రీడా దినోత్సవాన్ని పురస్కరించుకుని ఈ నెల 29వ తేదీన ప్రకటించిన ఎక్స్‌లెన్స్ అవార్డుల్లో తమ పాఠశాల మూడో స్థానంలో నిలిచిందని నూతక్కి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల హెచ్‌ఎం రాజీవ్ రత్న పేర్కొన్నారు. పాఠశాలలో శనివారం జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ క్రీడా దినోత్సవం సందర్భంగా జిల్లాలో ఆటల పోటీల్లో తమ పాఠశాల విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనబరిచారన్నారు. గుంటూరులోని ఆర్జేడీ కార్యాలయంలో విద్యాశాఖ ఉన్నతాధికారుల చేతులమీదుగా అవార్డులు అందుకోవడం జరిగిందన్నారు. ఆర్ఐపీఈ బాషా, ఏపీపీఈటీ ఎస్‌ఏపీఈ అసోషియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు కరిముల్లా చౌదరి, జిల్లా పీఈటీ ఎస్‌ఏపీఈ అసోషియేషన్ జనరల్ సెక్రటరీ సిహెచ్ కొండయ్య, ఎస్‌జీఈ సెక్రటరీ ఎం .రవి తదితరులు పాల్గొన్నారు.

నేడు కంటి వైద్య శిబిరం

ఫిరంగిపురం: మండలంలోని నుదురుపాడు గ్రామంలో సదావర్తి అన్నదాన సత్రంలో ఆదివారం ఉచిత కంటి వైద్యశిబిరం నిర్వహిస్తున్నట్లు సత్రం ఫౌండర్ జి.నాగేశ్వరరావు, ఉషారాణిలు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. శిబిరాన్ని ఎన్ఆర్ఐ మెడికల్ కాలేజీ (పెదకాకాని), మరియు జిల్లా అంధత్వ నివారణ సంస్థ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నామన్నారు. ఉదయం 9గంటల నుంచి మధ్యాహ్నం ఒంటిగంటవరకు శిబిరం జరుగుతుందన్నారు. కంటి వైద్య పరీక్షలు చేసి అవసరమైనవారికి కంటిశుక్ల ఆపరేషన్‌కోసం ఎన్ఆర్ఐ వైద్యశాలకు సిఫారసు చేస్తామని తెలిపారు. ప్రయాణ సౌకర్యం, భోజన వసతి ఉంటుందని, పరీక్షకు వచ్చేవారు తమ వెంట ఆధార్‌కార్డు, ఫోన్ తీసుకొని మాస్క్ ధరించి రావాలన్నారు.

కాంక్రీట్ తయారీలో నూతన పరిశోధన



తాడేపల్లిరూరల్: భవన నిర్మాణాలలో ఖర్చులను తగ్గిస్తూ ఎక్కువ కాలం మనగలిగే విధంగా కాంక్రీట్‌ను తయారు చేయడంలో కేఎల్‌యూ పరిశోధనా విద్యార్థి కన్నెగంటి జ్యోతిష్య బ్రహ్మచారి విజయం సాధించినట్లు వర్శిటీ రిజిస్ట్రార్ డాక్టర్ కె.సుబ్బారావు తెలిపారు. శనివారం తాడేపల్లి రూరల్ వడ్డేశ్వరంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈ పరిశోధనలో విజయం సాధించినందు గాను కేఎల్‌యూ బ్రహ్మచారికి పీహెచ్‌డీ ప్రదానం చేసిందని తెలిపారు. కన్నెగంటి జ్యోతిష్య బ్రహ్మచారి కాంక్రీట్ తయారీలో అనేక రకాల పరిశోధనలు చేశారని, ఎంతో వ్యయ ప్రయాసలకోర్చి కాంక్రీట్ తయారీ పైన పట్టు సాధించారన్నారు. ఈ పరిశోధన సివిల్ ఇంజినీరింగ్ నిర్మాణాల్లో దీర్ఘకాలిక స్థిరత్వ సామర్థ్యం, నాణ్యత పెంపుకు దోహదపడుతుందన్నారు.

వినాయక విగ్రహం ఊరేగింపులో అపశ్రుతి

బాణసంచా ఉన్న ఆటోలో నిప్పురవ్వ పడటంతో పేలి వృద్ధుడికి తీవ్రగాయాలు



రాయపూడి(తాడికొండ): వినాయక విగ్రహం ఊరేగింపులో అపశ్రుతి జరిగి వృద్ధుడు గాయాలపాలైన ఘటన తుళ్ళూరు మండలంలో రాయపూడి గ్రామంలో జరిగింది. సేకరించిన వివరాల ప్రకారం.. రాయపూడి నిమ్మకాయల మార్కెట్ వద్ద ఏర్పాటు చేసిన వినాయక విగ్రహం ఊరేగింపు నిర్వహిస్తుండగా టపాసులు కాల్చిన రవ్వలు ప్రమాదవశాత్తు బాణసంచా ఉన్న ఆటోలో పడటంతో అందులో ఉన్న టపాసులు అంటుకొని ఒక్కసారిగా మంటలు ఎగసిపడ్డాయి. ఈ ఘటనలో పక్కనే ఉన్న వృద్ధుడు కె పేరయ్యకు తీవ్ర గాయాలు కాగా చికిత్స నిమిత్తం వెంటనే విజయవాడ ఆసుపత్రికి తరలించారు.

వెనిగెళ్ల నాగేశ్వరమ్మ సంస్మరణ సభ

దుగ్గిరాల: రాజ్యసభ సభ్యునిగా, కేంద్ర మంత్రిగా పనిచేసిన దివంగత వెనిగళ్ల సత్యనారాయణ సతీమణి నాగేశ్వరమ్మ సంస్మరణ సభ శనివారం దుగ్గిరాలలోని పసుపు యార్డులో నిర్వహించారు. ఎంపీపీ షేక్ జబీన్ నాగేశ్వరమ్మ చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. సత్యనారాయణ దుగ్గిరాల పరిసర ప్రాంతాలకు చేసిన సేవలు గుర్తుచేశారు. మాజీ ఎంపీ, మంత్రి కాసు వెంకట కృష్ణా రెడ్డి తన సంతాప సందేశాన్ని కుటుంబ సభ్యులకు తెలియజేశారు. మాజీ ఎమ్మెల్యే నన్నపనేని రాజకుమారి, బీసీ కార్పొరేషన్ డైరెక్టర్ నందం అబద్దయ్య, కె.శ్రీలత, పలు పార్టీలకు చెందిన నాయకులు, మండల అధికారులు, సర్పంచ్‌లు, కుటుంబ సభ్యులకు సంతాపం తెలియజేసి, నివాళులర్పించారు.

వైఎస్సార్ సీపీ శ్రేణుల్లో నూతన ఉత్తేజం

- వివిధ అనుబంధ విభాగాల అధ్యక్షుల నియామకం
- నియోజకవర్గ వివిధ విభాగ కమిటీలు సైతం..



మంగళగిరి టౌన్/దుగ్గిరాల: వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆదేశాల మేరకు పార్టీ వివిధ అనుబంధ విభాగాల అధ్యక్షులను, నియోజకవర్గ వివిధ విభాగ కమిటీలను నియమిస్తూ శనివారం పార్టీ కేంద్ర కార్యాలయం ఉత్తర్వులు జారీ చేసింది. మంగళగిరి నియోజకవర్గ పరిధిలోని మంగళగిరి టౌన్, మండలం, తాడేపల్లి పట్టణం, మండలం, దుగ్గిరాల మండలాల కమిటీలను నియమించారు.

నియోజకవర్గ వివిధ విభాగాల కమిటీలు

మంగళగిరి టౌన్ ఎస్సీ విభాగం కమిటీ
వైస్ ప్రెసిడెంట్లు: కలకోటి చక్రవర్తి, కురగంటి ఆదాం , **జనరల్ సెక్రటరీలు:** దారా శ్రీనివాసరావు, నందేటి ప్రభాకర్, బియ్యపు రత్నరాజు. **సెక్రటరీలు:** కట్టిపోగు విజయ్, ఏనుగుల చక్రవర్తి, గేరపాటి హరీష్, మంచర్ల వినయ్, అవ్వంకి రాజు.

మంగళగిరి మండల ఎస్సీ విభాగం కమిటీ
వైస్ ప్రెసిడెంట్లు: కట్టిపోగు ప్రశాంత్, నేలపాటి యోహాన్ బాబు. **జనరల్ సెక్రటరీలు:**బేతపూడి కిషోర్, దగ్గుపాటి నెహేమియా, కర్రి రత్నం. **సెక్రటరీలు:** మొద్దూరి శ్యామ్ ప్రసాద్, తురక ప్రశాంత్, కట్టిపోగు వెంకటేశ్వరరావు, శాలి సాంబయ్య, నూతక్కి చక్రవర్తి. **ఎగ్జిక్యూటివ్ మెంబర్లు:** కురగంటి రామారావు, కొనికపాక జ్యోతి పాల్, మల్లవరపు కోటేశ్వరరావు, పచ్చల యోహానురావు, విస్తల రాజ్ కుమార్, దాసరి వంశీ, ఈపూరి కోటయ్య, చిలకా సంతోష్, దారా రత్నరాజు, తిరుపతి మోజేష్‌కుమార్, కుక్కమళ్ళ శివయ్య.

మంగళగిరి టౌన్ బీసీ విభాగం కమిటీ
వైస్ ప్రెసిడెంట్లు: మినిగ ఆంజనేయులు, కొల్లి కోటి, **జనరల్ సెక్రటరీలు:** కొల్లూరి ఏసుబాబు, బుర్రి శ్రీనివాసరావు, అవ్వారు శ్రీనివాసరావు, గుంటి నవీన్, **సెక్రటరీలు :** తోట శివశంకర్, గుండపు శంకరరావు, మల్లెల అన్నపూర్ణ, మెల్లెంపూడి రాఘవ, తన్నీరు సురేష్, తుమ్మా వీరాంజనేయులు. **ఎగ్జిక్యూటివ్ మెంబర్లు:** శివరాత్రి శ్రీకాంత్, ఉక్కు మహేష్, వెనిగళ్ళ నాగేశ్వరరావు, అవ్వారు జానకీరామ్, అందే లక్ష్మణ్, బిట్రా అశోక్, శ్రీవారి సుబ్రమహేశ్వరరావు, కుమ్మెర వెంకటేష్, కోదాటి శ్రీనివాసరావు, నక్కా గోపి, గుంటి లెవిన్, బూదాడి సాంబశివరావు, రావెల కృష్ణారావు, దండేటి రవి, కోరమిట్ట శ్రీనివాసరావు, కుక్కల రత్నరాజు, ఆదిమళ్ళ ఏసుబాబు.

మంగళగిరి మండల బీసీ విభాగం కమిటీ
వైస్ ప్రెసిడెంట్లు: గుర్రం అజయ్, ఆర్ల బ్రహ్మయ్య, **జనరల్ సెక్రటరీలు:** గండికోట మహేష్‌కుమార్, రాజోలు శ్రీనివాసరావు, చెరుకు కిరణ్, ఈదే మహేష్, **సెక్రటరీలు:** తిరుమల కొండ రవి, తాడిబోయిన శ్రీనివాసరావు, కురకుల అంకమరావు, దాసరి మదన్‌మోహన్, **ఎగ్జిక్యూటివ్ మెంబర్లు:** నల్లగొర్ల వెంకటేశ్వరరావు, గుజ్జాల రామకృష్ణ, కోడూరు వెంకట నారాయణ, దానబోయిన నాగయ్య, గైరుబోయిన శ్రీనివాసరావు, ఉడతా ప్రసాద్, నిమ్మాది ఉమ.

మంగళగిరి టౌన్ ఎస్టీ విభాగం కమిటీ
వైస్ ప్రెసిడెంట్లు: మేడ మల్లికార్జునరావు, జగన్నాధం ఫిరోజ్, **జనరల్ సెక్రటరీలు:** కుంభా బాలాజీ, కుంభా కామేశ్వరరావు, **సెక్రటరీలు:** మేడార అజయ్, దాసరి గోపి, పేరం నాగరాజు.

మంగళగిరి మండల ఎస్టీ విభాగం కమిటీ
వైస్ ప్రెసిడెంట్లు: నాగరాజు నాయక్, తోకల ఎల్లయ్య, **జనరల్ సెక్రటరీలు:** శ్రీకాంత్ నాయక్, చిన్నా, నర్సింహబాబు నాయక్, **ట్రెజరర్:** చిన్నకోటయ్య నాయక్, **సెక్రటరీలు:** జరపాల సాయి నాయక్, గిరి భాస్కర్, శ్రావణ్ కుమార్, **ఎగ్జిక్యూటివ్ మెంబర్లు:** అశోక్, శ్రీరామ్ నాయక్, శివప్రసాద్, గోపి నాయక్, దుర్గా నాయక్, బాలాజీ నాయక్

మంగళగిరి టౌన్ యువజన విభాగం కమిటీ
వైస్ ప్రెసిడెంట్లు: తెనాలి వినయ్‌కుమార్, వెనిగళ్ళ నాగేశ్వరరావు, కొండేటి చక్రవర్తి, షేక్ కరిముల్లా, **జనరల్ సెక్రటరీలు:** జిల్లపల్లి కోటేశ్వరరావు, గోలి వేణుకుమార్, ధర్మేందర్, సురేష్, దేవేందర్ రెడ్డి, మాచర్ల వినయ్‌కుమార్, పాపాబత్తుల విజయ్, రేపర్తి రాజేష్, ముద్రబోయిన శ్రీనివాసరావు, **సెక్రటరీలు:** నేరేటి కోటేశ్వరరావు, కె.కోటేశ్వరరావు, పి.అనీష్ కుమార్, షేక్ నాగుల్‌మీరా, నందం ఆనంద్, కె.భానుచందర్, కె. కృష్ణ ప్రసాద్, ఎం.షబ్బీర్, టి.జయపాల్, **ఎగ్జిక్యూటివ్ మెంబర్లు:** షేక్ ఖలీద్, ఎం .శ్యామ్, పి.వంశీ, పటాన్ బాజీ, ఎస్.శ్యామ్, ఎస్.తిరుపతిరావు, బి.మహేష్, ఎస్.వెంకట్, వై.వీర వెంకట సందీప్, కె.లవకుమార్, కె.శ్రీను, కృష్ణ మణికంఠ, ఉమా మహేష్, ఏసుబాబు, చిరంజీవి, బి. వెంకటేశ్వరరావు, కె. రాజేష్, షేక్ ఇస్మాయిల్, పి.జయ, వి.రాము, డి. రవితేజ, ఎస్.భవాని, ఎం .కోటేశ్వరరావు, షేక్ నాగూఫ్ షరీఫ్.

మంగళగిరి మండల యువజన విభాగ కమిటీ
వైస్ ప్రెసిడెంట్లు: ఎం. జాన్సన్, కె.ప్రభుదేవ కుమార్, షేక్ జిలానీ బాషా, **జనరల్ సెక్రటరీలు:** ఎస్. వంశీ, ఎల్. కిషోర్, జక్కు కోటి నాగులు, మణికిత్ రెడ్డి, ఎం .సునీల్ జోషి, తోట రాజేష్, **సెక్రటరీలు:** టి. నాగబాబు, కె. సురేష్, జె.సాయి నాయక్, జి.గోపి, వంశీ రెడ్డి, గజ్జెలకొండ గోపి, దాసరి అనీల్ కుమార్, **ఎగ్జిక్యూటివ్ మెంబర్లు:** కె.సతీష్, కె. భాస్కర్, షేక్ రఫీ, పి.సుభాష్, తోట సాయి, ఎన్.వెంకటేశ్వరరావు, జి.సుబ్బారావు, వి.ప్రేమ్‌కుమార్.

మంగళగిరి టౌన్ మహిళా విభాగం కమిటీ
వైస్ ప్రెసిడెంట్లు: కలకోటి స్వరూపరాణి, నాలి సుజాత, **జనరల్ సెక్రటరీలు:** షేక్ బేజి, కొల్లి హైమ, గోలి వెంకట సుబ్బమ్మ, **సెక్రటరీలు:** అందే సుజాత, రావూరి అంజలి, అప్పన్నదుర్గ, టి. జయసుధ, నూతలపాటి, కొల్లి ఇందిరాదేవి, **ఎగ్జిక్యూటివ్ మెంబర్లు:** పి. సంజీవకుమారి, లక్ష్మీ సుధ, దేవిక, ఎం. సుబ్బలక్ష్మి, సునీత, జంజనం పద్మ, ఎస్.లావణ్య, ఎం.స్వరాజ్య లక్ష్మి, దామర్ల రమాదేవి, వి.ఈశ్వరి, షేక్ రేష్మా, వెనిగళ్ల లక్ష్మి, ఎం.శోభారాణి, సిహెచ్ ప్రశాంతి, సిహెచ్ ధనశ్రీ, పి.రాజేశ్వరి, టి.పావని, యస్.అరుణ, జి.సీతామహాలక్ష్మి, డి.యేసుమణి, కె.పార్వతి, ఎ.మానస, పి.జరీనా, పద్మ, టి.బ్లెస్సీ, షేక్ అహమ్మదీ, కె.ప్రభావతి, పి.రూప, టి.సంధ్య, టి.వసంత కుమారి, కె.అనుపమ ప్రియదర్శిని, టి.నాగశ్రావణి, ఎం.అన్నపూర్ణ, ఎ.సౌందర్య, ఎం.నిర్మల.

మంగళగిరి మండల మహిళా విభాగం కమిటీ
వైస్ ప్రెసిడెంట్లు: బి. షాలిని, కె. ఇందిర, **జనరల్ సెక్రటరీలు:** ఎం.ప్రియ, కె.కనకరాజ్య లక్ష్మి, షేక్ గుల్జార్ బేగం, కె.అపర్ణ, **సెక్రటరీ:** నల్లగొర్ల గాయత్రి, **ఎగ్జిక్యూటివ్ మెంబర్లు:** ఎన్. వెంకాయమ్మ, ఎం.మాధవీలత, జి.సుధారాణి, ఎన్.నాగమల్లేశ్వరి, ఎం.నాగరాణి, డి.అనిత, కవిన్యా, జె.శాంతకుమారి.

మంగళగిరి మండల విద్యార్థి విభాగం కమిటీ
వైస్ ప్రెసిడెంటు: గాదె తేజవర్దన్ రెడ్డి, **జనరల్ సెక్రటరీలు:** కుక్కమళ్ల ఉమామహేశ్వరరావు, వి.నవీన్, బి.వెంకటరెడ్డి, **సెక్రటరీలు:** ఎన్.పవన్‌కుమార్, వీరబాబు, టి.భానుప్రకాష్, **ఎగ్జిక్యూటివ్ మెంబర్లు:** ఎస్. బాజీ, టి. రాజు, ఎం.శ్రీకాంత్, డి.గోపాలకృష్ణ, శిఖా బాజీ, టి.సనత్.

మంగళగిరి టౌన్ వివిధ అనుబంధ విభాగాల అధ్యక్షులు
రైతు విభాగం: అన్నపురెడ్డి రామకృష్ణారెడ్డి, ఇంటలెక్చువల్ ఫోరం: కూరపాటి వెంకట రామమోహన్, ఐటీ వింగ్ : పటాన్ బాజీ, దివ్యాంగుల విభాగం : దాసరి ప్రియానందం, పబ్లిసిటీ వింగ్ : గోలి సాంబశివరావు, మున్సిపల్ వింగ్ : మండల క్రిష్ణ, వైఎస్సార్‌టీయూసీ : నక్కా నాగరాజు, ఆర్‌టీఐ వింగ్ : కురగంటి రాజేష్.

మంగళగిరి మండల వివిధ అనుబంధ విభాగాల అధ్యక్షులు
రైతు విభాగం: చిడిపుడి సుధాకర్ రెడ్డి, ఇంటలెక్చువల్ ఫోరం: దేశబోయిన శ్రీనివాసరావు, ఐటీ వింగ్: ఈదా వేణుభూపాల్ రెడ్డి, దివ్యాంగుల విభాగం: తాడిబోయిన వెంకటేశ్వరరావు, పబ్లిసిటీ వింగ్: తాడెకోరు రమేష్‌బాబు, వైఎస్సార్‌టీయూసీ: దేవిరెడ్డి అమరేశ్వరరావు, ఆర్‌టీఐ వింగ్: పులివర్తి రాంబాబు, పంచాయతీరాజ్: కొదమకొండల వెంకటేశ్వరరావు.

తాడేపల్లి పట్టణ వివిధ అనుబంధ విభాగాల అధ్యక్షులు
రైతు విభాగం: తమ్మా సాంబిరెడ్డి, ఇంటలెక్చువల్ ఫోరం: మద్ది కృష్ణారెడ్డి, ఐటీ వింగ్: దారా అనూష, దివ్యాంగుల విభాగం: బత్తుల వెంకటేశ్వరరావు, పబ్లిసిటీ వింగ్: బోగాల రాజేష్‌కుమార్, మున్సిపల్ వింగ్: కోడిపిల్లల బాలకోటయ్య, వైఎస్సార్‌టీయూసీ: గుర్రం రాంబాబు, ఆర్‌టీఐ వింగ్: కొండూరు ఓమ్ ప్రసాద్.

తాడేపల్లి మండల వివిధ అనుబంధ విభాగాల అధ్యక్షులు
రైతు విభాగం: మేకా ప్రభాకర్ రెడ్డి, ఇంటలెక్చువల్ ఫోరం: వడ్డేశ్వరం లక్ష్మణరావు, ఐటీ వింగ్: చిడిపుడి సాయిప్రతాప్ రెడ్డి, దివ్యాంగుల విభాగం: నున్న ఆంజనేయులు, పబ్లిసిటీ వింగ్: పంది కోటేశ్వరావు, వైఎస్సార్‌టీయూసీ: పోలరెడ్డి సాంబిరెడ్డి, ఆర్‌టీఐ వింగ్: నల్లపు ప్రదీప్, పంచాయతీరాజ్: బిరుదుగడ్డ విజయేంద్రరావు.

దుగ్గిరాల మండల వివిధ అనుబంధ విభాగాల అధ్యక్షులు
రైతు విభాగం: ఈమని రామిరెడ్డి, ఇంటలెక్చువల్ ఫోరం: ఆరుమళ్ల రంగారెడ్డి, ఐటీ వింగ్: నల్లగొర్ల వీరయ్య దివ్యాంగుల విభాగం: బసవ పున్నయ్య, పబ్లిసిటీ వింగ్: మైలా గంగాధరరావు, వైఎస్సార్‌టీయూసీ: చిన్ని శంకర్, ఆర్‌టీఐ వింగ్: భీమవరపు శ్రీనివాస్‌రెడ్డి, పంచాయతీరాజ్: యార్లగడ్డ సూత్రం రాజు.

దుగ్గిరాల మండల బీసీ సెల్ కమిటీ:
వైస్ ప్రెసిడెంట్లు: నల్లగోర్ల నాగేశ్వర రావు, తాతా మహంకాళీ. **జనరల్ సెక్రటరీలు:** చినబోదుల శ్రీనివాసరావు, కలువ మోహన రావు, ఆళ్ళ మహేష్. **సెక్రటరీలు:** దూళ్ళ సాంబశివ రావు, పాలడుగు సాంబశివ రావు, దేశబోయిన బుజ్జి, షేక్ కునూర్ భాషా, యేమినేని కిరణ్. **కార్యవర్గ సభ్యులు:** మల్లవరపు గణేష్, బూపూడి సాంబశివరావు, తుళ్ళిమిళ్ళి శ్రీనివాస రావు, షేక్ మస్తాన్ వలి, ఉయ్యూరు నాగేశ్వర రావు, కుందేటి సుబ్బారెడ్డి, వెలవర్తి శ్రీనివాస రావు, తాడిబోయిన వరుణ్ కుమార్

దుగ్గిరాల మండల మహిళా విభాగం కమిటీ:
వైస్ ప్రెసిడెంట్లు: తుమ్మపూడి గోవిందమ్మ, అంగిరేకల మాధవి. **జనరల్ సెక్రటరీలు:** భీమవరపు పుష్ప కుమారి, యేమినేని వెంకటరమణ, మోతకట్ల లక్ష్మి. **సెక్రటరీలు:** తుల్లిమిల్ల భవాని, యేలూరి మల్లేశ్వరి, కోలా ఎల్జిబెత్, దేశబోయిన పద్మావతి, అంకత సునీల, గొడవర్తి లావణ్య. **ఎగ్జిక్యూటివ్ మెంబర్లు:** తాడిబోయిన పద్మావతి, టి.భూలక్ష్మి, మేదర మాధవి, షేక్ ఖబిద్ బీ, షేక్ సల్మా, మదు దుర్గా, నల్లబోత్తుని కుమారి, దేవభక్తుని నిర్మలాదేవి, తాడిబోయిన మాధవి, మాతంగి ఆషా కుమారి, వేదపల్లి అవ్వమ్మ, షేక్ మహబున్నీసా, కావూరి జ్యోతి, నల్లగోర్ల పార్వతి, పాలడుగు మహాలక్ష్మి, ఉయ్యూరు లక్ష్మీ ప్రసన్న, దానబోయిన కళావతి, షేక్ జాన్ సైదా, మేకల రమాదేవి.

దుగ్గిరాల మండల ఎస్సీ విభాగం కమిటీ:
వైస్ ప్రెసిడెంట్లు:కొండూరు శేషయ్య, పకనాటి సాంబయ్య. **జనరల్ సెక్రటరీలు:** నున్న రవి కుమార్, అద్దెపల్లి శేషగిరి, నెమలకంటి నవీన్. **సెక్రటరీలు:** చిలువూరి ప్రవీణ్, పోవూరి మహీంద్ర, మండే మనోజ్, తేజర్ల ప్రసన్న, బండేపల్లి నాగు బుల్లి(దేవాసు). **కార్యవర్గ సభ్యులు:** పోతర్లంక ఆనంద్ బాబు, మంచాల కోటేశ్వర రావు, కుంచుపూడి విజయ్, యామర్తి రాజశేఖర్, మెల్లం అశోక్, శృంగారపాటి రమేష్, ముదునూరి సుధీర్, చొక్కా భాస్కర రావు, పొన్నూరి యశ్వంత్ కుమార్.

దుగ్గిరాల మండల సోషల్ మీడియా విభాగం కమిటీ:
వైస్ ప్రెసిడెంట్లు: తిరుమల రావు, వంశీ. **జనరల్ సెక్రటరీలు:** సాయికిరణ్, ప్రవీణ్, సన్ని, **సెక్రటరీలు:** సంతోష్, సంతోష్ రెడ్డి, గోపి శివరాం, అర్జున్, ఆనంద్, **కార్యవర్గ సభ్యులు:** శశి కుమార్, షేక్ మస్తాన్, షేక్ మస్తాన్ వలి, కర్రా జ్యోతి, నల్లగోర్ల వీరయ్య, మొలబంటి అశోక్ కుమార్, వంశీ, శ్రీనివాస్, మునాఫ్, మురళీ కృష్ణ, సాంబయ్య, వెంకట్, వెంకటేష్, చక్రవర్తి, సుధీర్, అశోక్ కుమార్, రామాంజనేయులు, కిరణ్, రవి, చరణ్, చరణ్, భాను, ఆనంద్, ప్రదీప్, తేజ, రాజేష్.

దుగ్గిరాల మండల విద్యార్థి విభాగం కమిటీ:
వైస్ ప్రెసిడెంట్లు: ఆరుమళ్ళ సుబ్బారెడ్డి, దేశబోయిన రవితేజ. **జనరల్ సెక్రటరీలు:** షేక్ జానీ బాషా, యే మినేని వినోద్, పోపూరి జోతీషా, **సెక్రటరీలు:** తాడిబోయిన శశి, బోరుగడ్డ శేషబాబు, గొడవర్తి తేజ, కొండూరు నాగరాజు, పోదూరు సాయి కిరణ్, మంచికలపూడి పార్థసారధి. **కార్యవర్గ సభ్యులు:** కుర్రా మురళీ కృష్ణ, సదాం పవన్ మాధవ, కాజా నాగరాజు.

దుగ్గిరాల మండల యువజన విభాగ కమిటీ:
వైస్ ప్రెసిడెంట్లు: ఆళ్ళ బాల సుబ్రమణ్యం, షేక్ చాంద్ బాషా, కూచిపూడి దయాకర్, మంచాల గోపి శివరాం. **జనరల్ సెక్రటరీలు:** షేక్ అబ్దుల్ లతీఫ్, విజయ్ కుయార్, మోహన్ వెంకట్ కృష్ణ, కొండూరి కిరణ్ బాబు. **సెక్రటరీలు:** షేక్ షరీఫ్, యామర్తి లాజరు, కలవా మోహన్ రావు, మైలా రామ కృష్ణ, గొడవర్తి మధు. **కార్యవర్గ సభ్యులు:** గొడవర్తి ముత్యాల రావు, యార్లగడ్డ రాజ శేఖర్, మెండితోక సంతోష్, డొక్కు వంశీ కృష్ణ, కర్రె స్టాలిన్, బుస్సా రత్నం రాజు, కె.గణేష్, షేక్ మస్తాన్ బుడే, అద్దంకి నాగ రాజు, గంటా క్రాంతి కుమార్, మేరుగమాల ప్రేమ్ పాల్, శృంగారపాటి చక్రవర్తి, లంకోటి రవి తేజ, పాముల అశోక్ కుమార్, మాతంగి మహేష్, కొక్కిలగడ్డ బాబు, దానబోయిన రాంబాబు, తుమ్మపూడి చందు, పినపాటి సురేష్, చిలువూరి సునీల్.

మంగళగిరి టౌన్ మైనార్టీ సెల్ విభాగం కమిటీ
వైస్ ప్రెసిడెంట్లు: షేక్ అక్బర్ అలీ, షేక్ అబ్దుల రజాక్, **జనరల్ సెక్రటరీలు:** షేక్ రబ్బాని, షేక్ చాన్ బాషా, షేక్ సర్దార్, **సెక్రటరీలు:** షేక్ షబ్బీర్, షేక్ సంధాని, మొహమ్మద్ సమీర్, షేక్ షబ్బార్ బాషా, షేక్ దావూద్.

తాడేపల్లి టౌన్ ఎస్సీ విభాగం కమిటీ
వైస్ ప్రెసిడెంట్లు: ఇసుకపల్లి యేసోబు, కురగంటి ఉదయరాజు, **జనరల్ సెక్రటరీలు:** ఎం.విజయ్, వై.జాన్సన్,ఆర్.సురేష్, ట్రెజరర్:ఎస్.వేణుబాబు, **సెక్రటరీలు:** పి.బాబూరావు,కె.సిద్దార్థ, ఇ.రామారావు, ఇ.రాజు, పి. బాలయేసు, **ఎగ్జిక్యూటివ్ మెంబర్లు:** డి.వంశీ, కె.రాజు.

తాడేపల్లి టౌన్ బీసీ విభాగం కమిటీ
వైస్ ప్రెసిడెంట్లు: వి. కోటేశ్వరరావు, డి. గురవయ్య, **జనరల్ సెక్రటరీలు:** జి.నటరాజ్, షేక్ నాగూర్ వలి, పి.మోహనరావు, **ట్రెజరర్:** జి. కోటేశ్వరరావు, **సెక్రటరీలు:** ఎస్.గోవింద్, సిహెచ్ ప్రసాద్, పడమట సాయి, డి.దుర్గారావు, షేక్ మీరావలి.

తాడేపల్లి టౌన్ ఎస్టీ విభాగం కమిటీ
వైస్ ప్రెసిడెంట్లు: జి.అశోక్, ఎస్.గోపీనాథ్, **జనరల్ సెక్రటరీలు:** పి.విజయ్‌కుమార్, ఎం.శివలింగేశ్వరంరావు, యు.మల్లేశ్వరరావు, **ట్రెజరర్:** యు. శ్రీనివాసరావు, **సెక్రటరీలు:** డి. శ్రీకాంత్, ఎం. శ్రవణ్‌కుమార్, ఎం.నాగేశ్వరరావు, ఎం.రమేష్‌బాబు, కె. కోటేశ్వరరావు, **ఎగ్జిక్యూటివ్ మెంబర్లు:** ఎం.ప్రసాద్, టి.నవీన్

తాడేపల్లి టౌన్ యువజన విభాగం కమిటీ
వైస్ ప్రెసిడెంట్లు: సంకురు అశోక్, లింగమనేని సంతోష్, **జనరల్ సెక్రటరీలు:** పి.సత్యనారాయణ రెడ్డి, జె.రాజేష్, బిట్రా శివరామకృష్ణ, **ట్రెజరర్:** ఈదులమూడి పద్మ కిరణ్, **సెక్రటరీలు:** వి.తాండవ, ఎస్.అనీల్, ఓ.సతీష్, డి.సునీల్‌కుమార్, కె.మోహనసాయి, **ఎగ్జిక్యూటివ్ మెంబర్లు:** బి.హరికృష్ణ, ఆర్.గోవర్ధన్.

తాడేపల్లి మండల యువజన విభాగం కమిటీ
వైస్ ప్రెసిడెంట్లు: కె. సురేంద్ర, ఎస్.రాంబాబు, పి.బాజీ, **జనరల్ సెక్రటరీలు:** చైతన్య రెడ్డి, పి.డేవిడ్, సిహెచ్. శశి, సిహెచ్. వెంకట సాయి ప్రదీప్, **సెక్రటరీలు:** కె. తేజ, కె. రాకేష్, ఎం.నాగరాజు, అజయ్, ఎం .మధుసూధన రెడ్డి, **ఎగ్జిక్యూటివ్ మెంబర్లు:** పి.శ్రీకాంత్, జి.మహేష్‌కుమార్, ఎం.వినయ్, షేక్ షాహిద్, బి. రాఘవరావు, షేక్ అబ్దుల్ బాషా, పి. రవి, జి. చంద్రశేఖర్, సిహెచ్ సాయి. పి.మధు.

తాడేపల్లి టౌన్ మహిళా విభాగం కమిటీ
వైస్ ప్రెసిడెంట్లు:వై. మధురవాణి, ఇసుకపల్లి కుమారి, **జనరల్ సెక్రటరీలు:** పి.ఈశ్వరి, బి.కవిత, ఎం.పర్వీన్, ట్రెజరర్: జె. నాగమణి, **సెక్రటరీలు:** వెంకట రమణకుమారి, ఎం.శాంతి, ఎ.రాణి, సంషద్‌బేగం, ఎం .కల్పన, **ఎగ్జిక్యూటివ్ మెంబర్లు:** కె. రత్నం, షేక్ సాకిన్ బీ, పి. విజయలక్ష్మి, సిహెచ్. విజయలక్ష్మి కుమారి.

తాడేపల్లి మండల మహిళా విభాగం కమిటీ
వైస్ ప్రెసిడెంట్లు:పి. పద్మసుధ, బి.అంజలి, **జనరల్ సెక్రటరీలు:** జి.నాగేంద్రం, ఎ.దేవి, **సెక్రటరీలు:** బి.శ్రీవిద్య, ఎం.వెంకట రమణ, పి.సుజాత, డి.శాంతి సౌందర్య, బి.జీవకళ, డి.బుల్లమ్మాయి, **ఎగ్జిక్యూటివ్ మెంబర్లు:** కె. బాలమ్మ, జె.అనూష, షేక్ ఆరిఫా, ఎం .పద్మ, ఎ.పారు, పి.ఆరిబ్, ఎ.పార్వతి, కె.నవ్య.

తాడేపల్లి టౌన్ విద్యార్థి విభాగం కమిటీ
వైస్ ప్రెసిడెంట్లు: టి.ఈశ్వర్ ప్రసాద్ రెడ్డి, ఎ.దినేష్, **జనరల్ సెక్రటరీలు:** వి.కృష్ణ చైతన్య, షేక్ విజయ్, కె. వెంకట్, **ట్రెజరర్:** బి.దినేష్‌రెడ్డి, **సెక్రటరీలు:** ఎన్. సాయికాంత్, కె.కీర్తికిరణ్, షేక్ హాసన్, ఎ.బాజీ, కె.శ్రీనివాస్.

తాడేపల్లి టౌన్ మైనార్టీ విభాగం కమిటీ
వైస్ ప్రెసిడెంట్లు:షేక్ అహమ్మది, షేక్ అహమ్మద్ అలీ, **జనరల్ సెక్రటరీలు:** షేక్ యూసఫ్ బాషా, సయ్యద్ బాజీ, షేక్ సుభాని, **ట్రెజరర్:** షేక్ రహమాన్ బేగ్, **సెక్రటరీలు:** షేక్ నాగుర్ వలి, ఆయూబ్ అలీ, షేక్ హసీనా, షేక్ జావిద్, సయ్యద్ గౌస్.

తాడేపల్లి మండల మైనార్టీ విభాగం కమిటీ
వైస్ ప్రెసిడెంట్లు: షేక్ మాబు సుభాని, షేక్ రబ్బాని, **జనరల్ సెక్రటరీలు:** షేక్ మస్తాన్ వలి, షేక్ చిన నాగుల్ మీరా, షేక్ మస్తాన్ వలి, **సెక్రటరీలు:** పటాన్ నబీఖాన్, షేక్ జానీ, షేక్ జనీల్, షేక్ నాగుల్ మీరా, సయ్యద్ మౌలి, **ఎగ్జిక్యూటివ్ మెంబర్లు:** షేక్ మోహిల్, షేక్ దస్తగిరి, షేక్ జానీ బాషా, ఎం.సుభాని, షేక్ జాను, షేక్ ఖాజా, షేక్ రబ్బాని, షేక్ అబ్దుల్ రహమాన్, షేక్ అక్బర్ బాషా.

తాడేపల్లి టౌన్ సోషల్ మీడియా విభాగం కమిటీ
వైస్ ప్రెసిడెంట్లు: పి. శ్రీనివాస్, కె.విక్కీ, **జనరల్ సెక్రటరీలు:** బి. రాజు, ఎం.జగదీష్, ఎస్.రాహుల్, **ట్రెజరర్:** జి.గోపి, **సెక్రటరీలు:** టి. సాగర్, వి.అఖిల్, ఎల్.సుందర్, రోజ్‌రాము, కె.వెంకట కృష్ణ.

ఇంటింటికి చంద్రబాబు మోసాలు



క్యూ ఆర్ కోడ్ పోస్టర్లను ఆవిష్కరిస్తున్న దొంతిరెడ్డి వేమారెడ్డి, నాయకులు

- వైఎస్సార్ సీపీ మంగళగిరి సమన్వయకర్త దొంతిరెడ్డి వేమారెడ్డి
- మంగళగిరి 32వ వార్డులో 'బాబు ష్యూరిటీ – మోసం గ్యారెంటీ' కార్యక్రమం

మంగళగిరి టౌన్: చంద్రబాబు మోసపూరిత మ్యానిఫెస్టోను వైఎస్సార్ సీపీ నాయకులు, కార్యకర్తలు ఇంటింటికి తీసుకుని వెళ్లి ప్రజలకు గుర్తుచేయాలని వైఎస్సార్ సీపీ మంగళగిరి నియోజకవర్గ సమన్వయకర్త దొంతిరెడ్డి వేమారెడ్డి (డీవీఆర్) పిలుపునిచ్చారు. మంగళగిరి నగర పరిధిలోని 32వ వార్డులో శనివారం బాబు ష్యూరిటీ– మోసం గ్యారెంటీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా డీవీఆర్ మాట్లాడుతూ చంద్రబాబు మాటలకు ఎవరైనా మోసపోవాల్సిందేనన్నారు. వైఎస్సార్ సీపీ అధినేత వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి పథకాలను చంద్రబాబు కాపీ కొట్టి మరో ఆరు పథకాలు ఎక్కువ ఇస్తానని చెప్పడంతో ప్రజలు మోసపోయారన్నారు. మహిళలకు ఉచిత బస్సుల్లో సీట్లు లేక గొడవలు పడుతున్నారని అన్నారు. వైఎస్సార్ సీపీ ప్రభుత్వంలో రైతు భరోసా, ఇన్‌పుట్ సబ్సిడీ, క్రాప్ ఇన్సూరెన్స్, గిట్టుబాటు ధరలు ఇచ్చి రైతులను ఆదుకున్నామని వివరించారు. ప్రజల తరపున వైఎస్సార్ సీపీ నిలదీస్తేనే అరకొరగా తల్లికి వందనం, ఉచిత బస్సు అందించారని అన్నారు. అనంతరం చంద్రబాబు మ్యానిఫెస్టో క్యూ ఆర్ కోడ్ మ్యానిఫెస్టో పోస్టర్‌ను ఆవిష్కరించారు. పార్టీ పట్టణ గౌరవ అధ్యక్షులు మునగాల మల్లేశ్వరరావు, పట్టణ మహిళా అధ్యక్షురాలు సంకె సునీత, పట్టణ అధ్యక్షుడు ఆకురాతి రాజేష్, మండల అధ్యక్షుడు నాలి వెంకట కృష్ణ, జిల్లా నాయకురాలు సుధారాణి, తలకోటి స్వరూపరాణి, నాయకులు ఊట్ల శ్రీనివాసరావు, గౌస్ మొహిద్దీన్, ఎం.గోపి, మాతంగి బాబు, జగన్నాధ కళ్యాణ్, కర్రి ప్రదీప్, మాలిక్‌బాబు, హర్ష, లేళ్ల సురేష్, జయపాల్, కోటేశ్వరరావు, విజయలక్ష్మి, మనోహర్ తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

వైఎస్సార్ యూత్ ఆధ్వర్యంలో ఉత్సవాలు

రూ. 77 వేలకు లడ్డూ వేలం



వినాయక నిమజ్జనంలో మహానేత వైఎస్సార్ చిత్రపటంతో ఊరేగింపు

తాడేపల్లిరూరల్: తాడేపల్లి రూరల్ పరిధిలోని రెడ్ల రామమందిరం వద్ద వైఎస్సార్ యూత్ ఆధ్వర్యంలో శనివారం వినాయక నిమజ్జనం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇప్పటం గ్రామానికి చెందిన రామిరెడ్డి, విష్ణు, మణికంఠ రెడ్డి, శ్రీనివాస రెడ్డి ఇచ్చిన 25 కేజీల లడ్డూను వేలంపాట నిర్వహించగా తాడికొండ గ్రామానికి చెందిన జొన్నల శ్రీనివాసరెడ్డి రూ.77 వేలకు లడ్డూ పాటను దక్కించుకున్నారు. లడ్డూను వేలంలో దక్కించుకున్న శ్రీనివాసరెడ్డిని కమిటీ సభ్యులు ఘనంగా సత్కరించారు. అనంతరం ప్రత్యేకంగా అలంకరించిన ట్రాక్టర్‌పై వినాయక విగ్రహాన్ని ఏర్పాటు చేసి ముందు భాగంలో దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి చిత్రపటాన్ని ఏర్పాటు చేసి వైఎస్సార్, జగనన్న పాటలతో గ్రామోత్సవాన్ని నిర్వహించారు. గ్రామోత్సవం సందర్భంగా కమిటీ సభ్యులు భారీ అన్నదాన కార్యక్రమం నిర్వహించి గ్రామోత్సంలో తీర్థ ప్రసాదాలు అందజేశారు.

విఘ్నేశ్వరునికి ప్రత్యేక పూజలు

తాడేపల్లిరూరల్: తాడేపల్లి పట్టణ పరిధిలోని వైఎస్సార్ సెంటర్ (కొత్తూరు) విస్సా విఘ్నేశ్వర ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో జరిగిన విఘ్నేశ్వరుడి పూజా కార్యక్రమాల్లో అన్నదాన కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ మంగళగిరి నియోజకవర్గ సమన్వయ కర్త దొంతిరెడ్డి వేమారెడ్డి (డీవీఆర్) శనివారం పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. కొత్తూరు అంజనేయస్వామి దేవస్థానం అర్చకులు శ్రీనివాసరావు శర్మ, వైఎస్సార్ సీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

నిర్మాణాల్లో నాణ్యతా ప్రమాణాలు పాటించాలి

సీఆర్‌డీఏ కమిషనర్ కె కన్నబాబు

మంగళగిరి: రాజధాని నిర్మాణంలో వరల్డ్ బ్యాంక్, ఏషియన్ డెవలప్ మెంట్ బ్యాంక్‌లు ఫండింగ్ సంస్థలుగా వున్న నేపథ్యంలో వాటి నిబంధనలకు అనుగుణంగా నాణ్యతా ప్రమాణాలను పాటించాలని సీఆర్‌డీఏ కమిషనర్ కె.కన్నబాబు తెలిపారు. మండలంలోని నీరుకొండలో కల ఎస్ఆర్‌ఎం యూనివర్సిటీలో రెండు రోజుల పాటు సీఆర్‌డీఏ, నిక్‌మార్, ఎస్ఆర్‌ఎం యూనివర్సిటీలు నిర్వహించిన హెచ్‌ఎస్‌ఈఎం వర్క్‌షాప్ విజయవంతంగా ముగిసిందన్నారు. రాజధాని నిర్మాణ ప్రాజక్టులలో ఆరోగ్య భద్రత, పర్యావరణ అంశాలను పరిగణనలోకి తీసుకుని నిర్మాణం జరగాలన్నారు. రాజధాని నిర్మాణంలో ఇంజినీర్లు, కాంట్రాక్టర్లు, కన్సెల్టెంట్‌లు తదితర భాగస్వాములకు నైపుణ్య వృద్ధిని అందించే లక్ష్యంతో వర్క్‌షాప్‌లు నిర్వహించడం జరుగుతుందన్నారు. 165 మంది అధికారులు పాల్గొనగా అధికారులంతా ప్రతిజ్ఞ చేశారు. వృత్తి నిపుణులు తమ పనిచేస్తున్న ప్రాజక్టుల స్వభావం, నాణ్యత తదితర అంశాలపై లోతైన అవగాహన కలిగివుండాలన్నారు. అధికారులు, నిపుణులలో నైపుణ్యత పెంపొందించుకోవడానికి వర్క్‌షాప్‌లు నిర్వహించడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో నిక్‌మార్ యూనివర్శిటీ స్కూలు ఆఫ్ ఎడ్యుకేషన్ డీన్ డాక్టర్ సర్బేష్ మిశ్రా, ప్రొఫెసర్లు డాక్టర్లు ఎం.కామరాజన్, విష్ణు నంబూద్రి, ఎస్‌పీఎస్ శ్రీకర్ పాల్గొన్నారు.

కష్టపడి పనిచేసే వారందరికీ గుర్తింపు

వైఎస్సార్ సీపీ తాడికొండ సమన్వయకర్త బాల వజ్రబాబు



డైమండ్ బాబును కలిసి కృతజ్ఞతలు తెలుపుతున్న ఉడుముల పిచ్చిరెడ్డి తదితరులు

తాడికొండ: కష్టపడి పనిచేసే ప్రతి కార్యకర్తలకు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీలో గుర్తింపు తప్పక ఉంటుందని తాడికొండ నియోజకవర్గ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి వనమా బాల వజ్రబాబు (డైమండ్ బాబు) అన్నారు. గుంటూరు జిల్లా బూత్ కమిటీల విభాగ అధ్యక్షుడుగా ఎంపికైన ఫిరంగిపురం మండలానికి చెందిన ఉడుముల పిచ్చిరెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు మార్పుల శివరామిరెడ్డి పలువురు నాయకులు శనివారం ఇన్‌చార్జ్‌ను కలిసి పుష్పగుచ్ఛం అందజేసి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీకి నాయకులు, కార్యకర్తలే పునాదులు అని, కష్టపడి పనిచేసిన ప్రతి కార్యకర్తను గుర్తించి అందరి ఆమోదంతో పదవుల ఎంపిక జరుగుతుందన్నారు. మండల పార్టీ అధ్యక్షులు మార్పుల శివరామిరెడ్డి, దాసరి సురేష్, మాజీ సొసైటీ అధ్యక్షులు చేవూరి రామ్మోహనరెడ్డి, బి.అంజిరెడ్డి, మండల మైనార్టీ, ఎస్సీ, ఐటీ విభాగం నాయకులు షేక్ మస్తాన్ వలి, బి.సాల్మన్, ప్రతాప్ దేవ్, మారం శ్రీనివాసరెడ్డి, ఎం.శ్రీనివాస రెడ్డి, బాలిరెడ్డి, తుపాకుల కృష్ణ, పి.శ్రీనివాసరెడ్డి, డి.మల్లిఖార్జున రెడ్డి, కె మస్తాన్ రావు తదితరులు పాల్గొన్నారు.

నిజాయితీతో సేవలు అందించిన వారిని ప్రజలు మరువరు



నాగమల్లేశ్వర రావు- ఫిలోమిన దంపతులను సన్మానిస్తున్న దొంతిరెడ్డి వేమారెడ్డి

దుగ్గిరాల: నిజాయతీతో సేవలు అందించిన వారిని ప్రజలు మరిచిపోరని వైఎస్సార్ సీపీ మంగళగిరి నియోజకవర్గ సమన్వయ కర్త దొంతిరెడ్డి వేమారెడ్డి (డీవీఆర్) ఆకాంక్షించారు. శనివారం దుగ్గిరాల మండలం చిలువూరు గ్రామంలో కేంద్ర ప్రభుత్వ టొబాకో డిపార్ట్మెంట్ ఉద్యోగిగా 40 సంవత్సరాలు పాటు విధులు నిర్వహించిన చిలువూరు నాగమల్లేశ్వరరావు ఉద్యోగ విరమణ సభ నిర్వహించారు. నాగమల్లేశ్వరరావు సతీమణి ఫిలోమిన వైఎస్సార్ సీపీ మంగళగిరి నియోజకవర్గ మహిళా విభాగం అధ్యక్షురాలిగా కొనసాగుతున్నారు. కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న దొంతిరెడ్డి వేమారెడ్డి (డీవీఆర్) దంపతులు ఇద్దరిని శాలువాతో సన్మానించి, వారికి పుష్ప గుచ్ఛం అందించారు. అనంతరం ఆయన వారికి ప్రత్యేక అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో పార్టీ నియోజకవర్గ ఎస్సీ విభాగం అధ్యక్షుడు కట్టెపోగు భూషణం, గ్రామ అధ్యక్షుడు షేక్ సుభాని, రజనీకాంత్, ప్రవీణ్, గోపి, కుక్కమళ్ళ శేషు, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.